బుధవారం 14 ఆగస్టు 2024
ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396

అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com







ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి..ట్రాప్ లో కీలక విషయాలు 2లో



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం ఫైర్.. 2లో




వీడికి పిచ్చి బాగా ముదిరింది.... పాము నోట్లో నాలుక పెట్టి పరాచకాలు...? 3లో



ఈ సమస్యలపైనే మా పోరాటం.. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సంచలన ట్వీట్.. 3లో

## విజయవంతంగా విదేశీ పర్యటన ముగించుకొని ఇండ్లకు చేరిన రేవంత్ టీం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:** పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి టీం పర్యటన ముగిసింది. మంగళవారం దక్షిణ కొరియా పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపిన రేవంత్ అండ్ టీం ఇయ్యాల ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంది. అమెరికా నుంచి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా పలువురు పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలను ఆకర్షించడంలో సక్సెస్ అయిన సీఎం రేవంత్‌రెడ్డి.. దక్షిణ కొరియాలోనూ దానిని కొనసాగించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వం సమకూరుస్తున్న సౌకర్యాలను అక్కడ జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం వివరించారు. చివరి రోజు దక్షిణ కొరియాలో పలువురు పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపారు సీఎం. కొరియా బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. శాంసంగ్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, జీఎస్ కల్టెక్స్, సెల్ ట్రయాన్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం చర్చలు జరిపారు. కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ చైర్మన్ కియాక్ సంగ్, వైస్ చైర్మన్ సొయాంగ్ జూ సహా 25 అగ్ర శ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. మరోవైపు అమెరికా పర్యటనలో రూ.31వేల 532 కోట్ల పెట్టుబడులను సాధించినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి



## ఇయ్యాల్నే కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం శంకుస్థాపన




### హైదరాబాద్ లో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ కు ఇయ్యాల శంకుస్థాపన

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:హైదరాబాద్ లో ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ తమ కొత్త క్యాంపస్ ను ఇయ్యాల బుధవారం శంకుస్థాపన చేయనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హాజరు కానున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ కంపెనీ సీఈవో రవికుమార్ తో చర్చలు జరిపారు. న్యూజెర్సీలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా కాగ్నిజెంట్ కంపెనీ పది రోజుల్లోనే కొత్త క్యాంపస్ విస్తరణకు శ్రీకారం చుట్టింది. ఒప్పందంలో భాగంగా తమ కంపెనీ విస్తరణ ప్రణాళికలను ముందుగానే వెల్లడించింది. హైదరాబాద్ లో 10 లక్షల చదనపు అడుగుల కొత్త క్యాంపస్ నెలకొల్పుతామని, అదనంగా 15 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ప్రకటించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త క్యాంపస్ ఫోకస్ చేస్తుంది.



## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో ఏసీబీ దాడులు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో కుళ్లిపోయిన పదార్థాలతో భోజనం వండుతున్నారనే ఆరోపణలున్నాయి. అదేవిధంగా గత కొన్ని రోజులుగా హాస్టళ్లలోని విద్యార్థులు తరుచూ అస్వస్థతకు గురవుతున్నారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలోని బాలుర గురుకుల పాఠశాలలో తీవ్ర కడుపునొప్పితో విద్యార్థి మృతి చెందిన విషయం కూడా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ హాస్టళ్లలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో మంగళవారం ఉదయం నుంచి అధికారులు తనిఖీలు నిర్వహించారు. హాస్టళ్లలో ఆహారంతోపాటు సౌకర్యాలపై ఆకస్మిక సోదాలు నిర్వహించారు. కాగా, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహంలో మంగళవారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హాస్టల్‌లో విద్యార్థులకు అందజేస్తున్న ప్రభుత్వ ప్రయోజనాలను పరిశీలించారు. ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించడం లేదన్న ఫిర్యాదులపై కొంతకాలంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం.

## రాష్ట్రంలో మూడు రోజులు వానలు-దంచుడే దంచుడు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:** తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్‌ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

## హరీష్ రావు ఆరోపణలు.. మంత్రి తుమ్మల కంట కన్నీరు



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:** హరీష్ రావు ఆరోపణలపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కన్నీరు పెట్టుకున్నారు. హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ తాను ఎప్పుడూ అభివృద్ధి కోసమే పని చేశానని, ప్రకటనల కోసము అడ్వర్టైజ్మెంట్ ల కోసం, రాజకీయాల కోసం పనిచేయననీ తాను ఎప్పుడూ నిరంతరం రైతుల కోసం పనిచేస్తానని చెప్పాడు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేసినా ఏ నాయకుడు మంచి పనులు చేసిన వారి పనులని ముందుకు పోయే విధంగా చేశాను అని మాత్రమే అన్నారు . సీతారామ ప్రాజెక్టుకి నీటిని విడుదల చేసే సందర్భంలో మీరు వస్తే మేము మీపై కూడా నీళ్లు చల్లుతామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నాడు. తాను అభిమానించే నాయకుడు మాజీ ఆర్థిక మంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అంటున్నారు. నేను అభిమానించే వ్యక్తులు, రాజకీయ నాయకుడు మాజీ ఆర్థిక మంత్రి కూడా నా మీద మాట్లాడిన తీరు బాధాకరం అన్నారు. మీరు పూర్తి చేసి ఆ క్రెడిట్ ఎందుకు తీసుకోలేదన్నారు. కొంతమంది స్థానిక పెద్దలు కూడా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. పది నియోజకవర్గాలకు నీళ్లు వెళ్ళాలన్నారు. పార్టీల పరంగా అభివృద్ధి పథకాలు నేను చేయనని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ కేసు... కేజ్రీవాల్, కవితకు మళ్లీ షాక్

**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 13:** ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జ్యూడీషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. మంగళవారం వీరిద్దరిని తిహార్ జైలు నుంచి వర్చువల్‌గా జడ్జి ఎదుట హాజరుపరిచారు. వాదనల అనంతరం సెప్టెంబర్ 2వ తేదీకి కస్టడీకి పొడిగిచింది. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్‌పై ఈనెల 20వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ జరుగనుంది. ఇదిలా ఉండగా లిక్కర్ కేసులో అరెస్టయిన కవిత, కేజ్రీవాల్‌కు కోర్టులు బెయిల్ ఇచ్చేందుకు తరచూ నిరాకరిస్తున్నాయి. కేజ్రీవాల్‌కు లోక్‌సభ ఎన్నికల సమయంలో సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వగా.. అవసరమైన బెయిల్ బాండ్ అందించనందున మళ్లీ రిమాండ్ ఖైదీగా తిహార్ జైలుకు రావాల్సి వచ్చింది. ఇటీవల.. బెయిల్ కోసం కేజ్రీవాల్ పెట్టుకున్న పిటిషన్‌ను ఆగస్టు 5వ తేదీన ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. అయితే.. కవితకు మాత్రం అరెస్టయిన నాటి నుంచి ఇప్పటివరకు బెయిల్ రాకపోవటం గమనార్హం. ఈ కేసులో కవితది ప్రధాన పాత్ర అని అధికారులు ఆరోపిస్తుండటంతో.. న్యాయస్థానాలు ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ వస్తున్నాయి.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ...ఎందుకంటే?





## వినేశ్ ఫొగాట్ అప్పీల్‌పై తీర్పు మళ్లీ వాయిదా

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 13: పారిస్ ఒలింపిక్స్‌లో తనపై అనర్హత వేటు వేయడాన్ని సవాలు చేసిన రెజ్లర్ వినేశ్ ఫొగాట్ కేసు మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడ్డ ఈ కేసు తాజాగా ఆగస్టు 16కు పోస్ట్‌పోన్ అయ్యింది.




## ప్రధాని మోదీకి పాకిస్తాన్ మహిళ ఖమర్ షేక్ రాఖీ... దశాబ్దాలుగా కొనసాగుతున్న అన్నా చెల్లెల్ల అనుబంధం



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 13:**రక్షాబంధన్..రాఖీ పౌర్ణమి అని కూడా పిలుస్తాం..అన్నాచెల్లెళ్లు..అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక ఈ పండగ.. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో జరుపు కుంటాం..ఈ సారీ కూడా ఈనెల 19న రక్షాబంధన్.. జరుపుకునేందుకు దేశ ప్రజలను సన్నద్ధం అవుతున్నారు. అయితే రాఖీ పౌర్ణమీ రోజున ప్రముఖులకు చిన్నారులు, విద్యార్థులు రాఖీలు కట్టడం చేస్తుంటారు..అయితే దేశ ప్రధాని నరేంద్ర మోదీకి గత రెండు దశాబ్దాలుగా మన పక్క దేశమైన పాకిస్తాన్ మహిళ రాఖీ కడుతోంది. ప్రధాని మోదీని సోదరునిగా భావించిన ఆమే.. ఖమర్ షేక్.. 1990 నుంచి మోదీకి రాఖీ కడుతున్నారు. ఈ సారి కూడా మోదీకి రాఖీ కట్టేందుకు సిద్ధమతున్నారు. పాకిస్తానీ మహిళ.. ఖమర్ షేక్.. గత 29యేళ్లుగా ప్రధానికి రాఖీ కడుతోంది. షేక్ కరాచీలో జన్మించిన ఖమర్.. పెళ్లి అయిన తర్వాత భారత్ కు వలస వచ్చారు.

మిగతా.. 2లో

## అదానీపై ఢిల్లీలో పోరాటం.. తెలంగాణలో రెడ్ కార్పెట్.. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిపై కేటీఆర్ ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:హిండెన్ బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ-సెబీ ఆరోపణలపై దేశవ్యాప్త ఆందోళనకు పిలుపులిచ్చిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం అదే అదానీ కంపెనీకి రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలకడం ఆ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా.? అని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నించారు. అదానీపై జాతీయ కాంగ్రెస్‌కు ఒక నీతి..? రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మరో నీతా..? అని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక వైపు మీరేమో%ో% అదానీ-సెబీ ఆరోపణలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నారు. కానీ ఇక్కడ మీ కాంగ్రెస్ ముఖ్యమంత్రేమో.. అదానీకి స్వయంగా రెడ్ కార్పెట్ పరుస్తున్నారు.. అదానీ కంపెనీకి ద్వారాలు తెరుస్తున్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఏకంగా అదానీకే అప్పగిస్తున్నారు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

బుధవారం 14 ఆగస్టు 2024



## దుప్పల్లి అంజన్న ఆలయ అభివృద్ధికి దాతల సహకారం



ఇయ్యాల్టి న్యూస్, చిన్న చింతకుంట,( ప్రతినిధి కురుమూర్తి) ఆగస్టు 13: మహబూబ్ నగర్ జిల్లా మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి గ్రామంలోని పలువురు దాతలు, గ్రామస్తులు స్వచ్ఛందగా ముందుకు వచ్చి సహకరిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి ముమ్మల్ల మహేందర్ వాల్మికి తెలిపారు. మంగళవారం దాతల సహకారంతో వచ్చిన నిధులతో ఆలయ పరిసర ప్రాంతాలలో కాంక్రీట్ పనులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు మాసన్న, మండ్ల రాములు, మహేందర్, మాసన్న, వి.అంజన్న, భూపని మహేందర్ తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ...ఎందుకంటే?



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13:** తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లులేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ) ఫలాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి లేఖ రాశారు. గ్రామీణ భారతదేశంలోని ప్రతి ఒక్కరి సొంతింటి కలను సాకారం చేయడానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన %-% గ్రామీణ పథకాన్ని 2016 లో ప్రారంభించిందన్నారు. పథకం ప్రారంభ సమయంలో గ్రామీణ భారతదేశంలోని సొంతిల్లు లేని పేద కుటుంబాలకు ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో మార్చి, 2024 నాటికి 2.95 కోట్ల పక్కా ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు కిషన్ రెడ్డి. మొదటి విడత గడువు ముగిసిన ఈ పథకాన్ని కొనసాగిస్తూ రెండవ విడతలో భాగంగా ఏప్రిల్, 2024 నుండి మార్చి, 2029 మధ్య కాలంలో మరో 2 కోట్ల పక్కా ఇళ్లను సొంతిల్లు అవసరమున్న గ్రామీణ ప్రాంత పేద కుటుంబాలకు నిర్మించి ఇవ్వాలని తద్వారా కనీసం 10 కోట్ల మందికి లబ్ధిని చేకూర్చాలని 09.08.2024 న జరిగిన కేంద్ర మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారన్నారు.

## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం ఫైర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13: జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలు, కబ్జాలపై ఉక్కుపాదం మోపుతుంది. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సోమవారం మీడియా సమావేశం నిర్వహించిన మరి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ - నందగిరి హిల్స్, గురు బ్రహ్మ నగర్ లో జీహెచ్ఎంసీ పార్క్ లో కట్టిన కాంపౌండ్ గోడను కూల్చారని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై, అతని అనుచరులపై డీవీఎం అధికారుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఫైర్ అయ్యారు. మంగళవారం ఉదయం ప్రెస్ మీట్ పెట్టిన ఆయన.. రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందని.. అందుకే తనపై కేసు పెట్టారని ఎద్దేవ చేశారు. అలాగే అధికారులు వస్తుంటారు..పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని చెప్పుకొచ్చారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటనపై సదరు అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని.. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని.. ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చెప్పుకొచ్చారు.

## ప్రధాని మోదీకి పాకిస్తాన్ మహిళ ఖమర్ షేక్ రాఖీ... దశాబ్ధాలుగా కొనసాగుతున్నఅన్నా చెల్లెల్ల అనుబంధం

**(మొదటి పేజీ తరువాయి)**

1990లో తొలిసారి మోదీని కలిసిన ఆమె అప్పటినుంచి ఇప్పటివరకు రాఖీ కడుతోంది. 30వ సారి ప్రధాని మోదీకి రాఖీ కట్టేందుకు ఢిల్లీకి వచ్చేందుకు సిద్దమైంది. ఖమర్ షేక్.. 1981లో ఇండియాకు చెందిన మొహ్సిన్ షేక్ ను పెల్లి చేసుకుంది. అప్పటినుంచి భారత్ లో స్థిరపడింది. 1990 నుంచి ఖమర్ 35యేళ్లుగా మోదీతో టచ్ లో ఉన్నారు. ప్రధాని మోదీకి ఖమర్ షేక్ కట్టే రాఖీలో ఓ ప్రత్యేకత ఉంది.. ఖమర్ ఆ రాఖీలను మార్కెట్ లో కొనుగోలు చేయదు.. ఆమె స్వహస్తాలతో తయారు చేస్తుంది.ప్రధాని మోదీ చేతికి కట్టే వరకు ఆమె చేతులు తప్పా మరొకరు వాటిని ముట్టుకోరు. అది ప్రత్యేకత.

## పంద్రాగస్టు వేడుకలకు వంజరులు పెద్ద ఎత్తున తరలి రావాలి

### రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 13: పంద్రాగస్టు వేడుకలకు వంజరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్ కోరారు. తార్నాకలోని రాష్ట్ర వంజరి సంఘం భవనంతో నిర్వహిస్తున్న పంద్రాగస్టు వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలను ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్ తదితరులతో కలసి ఆయన వివరించారు. రేపు గురువారం 15న తార్నాక వంజరి సంఘం భవనంలో ఉదయం 10 గంటలకు జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు గత విద్యాసంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా చదువులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వంజరి విద్యార్థినులను ఘనంగా సన్మానించి వారికి సంఘం తరపున ఆర్థిక సాయం అందజేస్తామని కాలేరు నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి వంజరి కులస్తులందరు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎన్‌ఆర్ఐ నందకిషోర్ రాయ్ బాసట



ఇయ్యాల్టి న్యూస్, భువనగిరి, ఆగస్టు 13: యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భువనగిరికి పట్టణానికి చెందిన ఎన్‌ఆర్ఐ నందకిషోర్ రాయ్ బాసటగా నిలిచారు. 90 విద్యార్థులకు భోజనం ప్లేట్లతో పాటు గ్లాసులను అందజేశారు. తన చిన్ననాటి మిత్రుడు, ప్రదీప్ కన్నా ఆ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తుండడంతో మొదటగా ఆ స్కూల్లోని విద్యార్థులకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.త్వరలో మరిన్ని గ్రామాల్లోని పాఠశాలకు భోజనం ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేస్తామని నందకిషోర్ రాయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ,పాఠశాల సిబ్బంది నవీన్, షకీల్ పాల్గొనగా ఈ కార్యక్రమాన్ని గుండా శ్రవణ్ అమెరికాలో ఉన్న ఎన్నారై లతో సమన్వయం చేశారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ...హిందూ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో



ఇయ్యాల్టి న్యూస్, చిన్న చింతకుంట,( ప్రతినిధి కురుమూర్తి) ఆగస్టు 13: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండల కేంద్రంలో హిందూ ఐక్యవేదిక, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హిందూ సంఘాలు మంగళవారం బంద్ నిర్వహించాయి. చిన్న చింతకుంట మండల కేంద్రంలో ఉన్న వ్యాపార సముదాయాలు, విద్యాసంస్థలు సంపూర్ణంగా తమ మద్దతు ప్రకటించాయి. అంతకుముందు మండల కేంద్రంలో ఉన్న హిందూ బంధువులు, యువకులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కురువ రమేష్, దశరథ్, గుబ్బ శ్రీను, వెంకటేష్, హిందూ సంఘాల నాయకులు నరేందర్, మంగ శ్రీను, అంబాజీ, సందీప్, కళ్యాణ్, సాంబ, శంకర్, సందీప్, గ్రామ హిందూ బంధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి

## విద్యార్థుల మృతిపై ఆరా



**ఇయ్యాల్టి న్యూస్, వేములవాడ, (ప్రతినిధి సదానందం) ఆగస్టు 13:** రాజన్న సిరిసిల్లా జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ ,మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులతో కలసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. విద్యార్థులు గణాధిత్య, అనిరుధ్ మృతికి గల కారణాలను తోటి విద్యార్థులను అడిగి వారు తెలుసుకున్నారు. అలాగే అస్వస్థతకు గురైన నలుగురు చిన్నారుల పరిస్థితిపై పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆందోళనలకు గురవుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్‌ను చూసి మృతిచెందిన చిన్నారుల తల్లిదండ్రులు బోరున విలపించారు. కంటతడి పెట్టుకున్న వారిని డిప్యూటీ సీఎం ఓదార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తమ పిల్లల పరిస్థితి ఏంటని మిగిలిన విద్యార్థుల తల్లిదండ్రులు అడగ్గా.. విచారణ చేపట్టి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి : ఏఎస్పీ శేషాద్రి రెడ్డి




**ఇయ్యాల్టి న్యూస్, వేములవాడ,(ప్రతినిధి సదానందం) ఆగస్టు 13:** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని రాజన్నసిరిసిల్లా జిల్లా వేములవాడ ఏఎస్పీ శేషాద్రి రెడ్డి కోరారు. మంగళవారం వేములవాడ ఏఎస్పీ శేషాద్రిరెడ్డిని బోయిన్ పెల్లి మండల బీజేపీ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, బీజేపీ నాయకులు తిరుపతి రెడ్డి, గ్రైశెట్టి ప్రశాంత్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## వేములవాడ రాజన్న 33 రోజుల హుండీ ఆదాయం... రూ.కోటి 31 లక్షలు



ఇయ్యాల్టి న్యూస్, వేములవాడ, (ప్రతినిధి సదానందం), ఆగస్టు 13: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీల లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఆలయ ఓపెన్ స్లాబ్ లో నిర్వహించిన హుండీల లెక్కింపులో మొత్తం 33 రోజేల్లో రూ.1 కోటి 31 లక్షల, 19 వేల 460 రూపాయిల నగదు కాగా , 92 గ్రాముల బంగారం, 9 కిలోల 600 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు.

## ఏసీబీ వలలో అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి


### ట్రాప్‌లో కీలక విషయాలు



**ఇయ్యాల్టి న్యూస్, రంగారెడ్డి,ఆగస్టు 13:** రంగారెడ్డి జిల్లాలో మరో అవినీతి తిమింగలంను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి అదుపులో తీసుకున్నారు. జక్కిడి ముత్యంరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు తో జాయింట్ కలెక్టర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రంగారెడ్డి అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మంగళవారం రూ.8 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ధరణి వెబ్‌సైట్‌లోని నిషేధిత జాబితా నుంచి 14 గుంటల భూమిని తొలగించాలని సీనియర్ అసిస్టెంట్‌ను జక్కిడి ముత్యంరెడ్డి కోరారు. ఈ పని చేసేందుకు సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ రెడ్డి ఎనిమిది లక్షలు జక్కిడి ముత్యంరెడ్డి నుంచి డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు జక్కిడి ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ పథకం ప్రకారం కారులో రూ.8 లక్షలు పెట్టారు. మధుమోహన్ రెడ్డిని విచారించగా.. భూపాల్ రెడ్డి చెబితేనే డబ్బులు తీసుకున్నానని అధికారులకు చెప్పాడు. భూపాల్ రెడ్డికి ఫోన్ చేసిన సీనియర్ అసిస్టెంట్ ఏసీబీ అధికారుల ముందు మాట్లాడాడు. పెద్ద అంబర్ పేట ఔటర్ రింగ్ రోడ్డుకు డబ్బులు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్ ఫోన్ లో తెలిపారు. పెద్ద అంబర్ పేటలో జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డికి డబ్బులు ఇస్తుండగా సీనియర్ అసిస్టెంట్ మధుమోహన్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఇద్దరిని అరెస్ట్ చేసిన అనంతరం భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ నివాసాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. భూపాల్ రెడ్డి ఇంట్లో రూ.16 లక్షల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భూపాల్ రెడ్డి ఇల్లు, కార్యాలయంలో సోదాలు చేశారు.


## రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు వెంటనే నిలిపివేయాలి

### గ్రేటర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు




ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 13: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు వెంటనే నిలిపివేయాలని గ్రేటర్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు కోరారు. ఈ మేరకు మంగళవారం చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు చిక్కాదేవదాసుతో కలసి రాష్ట్ర పద్మశాలి ఎన్నికల కమిషనర్ భువనగిరి ఉదయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.బైలా రూల్ నెంబర్ 10 ప్రకారం ఎన్నికలు నిర్వహించడం లేదని వారు అన్నారు. బైలా రూల్ ప్రకారం అధ్యక్షుని ఎన్నుకోవడానికి గ్రామం నుండి అధ్యక్షుడు ,ప్రధాన కార్యదర్శి తో పాటు కోశాధికారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని వారు వివరించారు. అదే విధంగా మండల స్థాయిలో పదిమందికి ఓటు హక్కు, మున్సిపాలిటీకి 12 ఓట్లు, జిల్లాకు 51 ఓట్లు అనుబంధ సంఘాలకు మూడు ఓట్లు మరియు శాశ్వత సభ్యులకు జిల్లాకు 250 మంది మించకుండా ఉండాలని, కానీ బైలాకు వ్యతిరేకంగా రాష్ట్ర మొత్తంలో 45 వేల మంది సభ్యత్వం ఉన్న అందరికీ ఓటు హక్కు కల్పించడం బైలాకు వ్యతిరేకం అని వారు తెలిపారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం బైలాను ధిక్కరించి ఎన్నికలు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. సంఘం ఎన్నికలు చట్ట ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ఈ సమస్యలపైనే మా పోరాటం.. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే సంచలన ట్వీట్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, ఆగస్టు 13: రాజ్యాంగంపై దాడి కొనసాగుతోందని, కులగణన అనేది ప్రజల డిమాండ్ అని, అగ్ని పథ్ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్ చార్జ్‌లు, పీసీసీ అధ్యక్షుల సమావేశం జరిగింది ఈ మీటింగ్ అనంతరం కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. పలు డిమాండ్లపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన.. ఎన్నికల సన్నద్ధత కోసం సంస్థాగత విషయాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన వివిధ అంశాలపై చర్చించడానికి ప్రధాన కార్యదర్శులు, రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఇందులో చర్చకు వచ్చిన అంశాల్లో సెబి, అదానీల మధ్య అనుబంధం యొక్క దిగ్భ్రాంతికరమైన వెల్లడిపై సమగ్ర దర్యాప్తు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. స్టాక్ మార్కెట్లో చిన్న పెట్టుబడిదారుల డబ్బు ప్రమాదంలో పడే ప్రమాదం ఉందని, మోడీ ప్రభుత్వం తక్షణమే సెబీ చైర్‌పర్సన్ రాజీనామాను కోరాలని అన్నారు. అంతేగాక ఈ విషయంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. హద్దులేని నిరుద్యోగం, అనియంత్రిత ద్రవ్యోల్బణం, గృహ పొదుపు క్షీణత వంటి ముఖ్యమైన సమస్యలు మా దృష్టికి వచ్చాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు ద్రోహం చేశారని ఆరోపించారు.

# వైద్యురాలిపై హత్యాచారం.. కేసును సీబీఐకి అప్పగించిన హైకోర్టు





ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 13: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా లేడీ డాకర్ట్ రేప్ అండ్ మర్డర్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ కోల్‌కతా హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.కేసు విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది. ఈ కేసు విచారణకు ఆదివారం వరకు కోల్‌కతా పోలీసులకు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ డెడ్‌లైన్ విధించారు. అయితే దీదీ డెడ్‌లైన్ కంటే ముందే హైకోర్టు కేసు విచారణను సీబీఐకి అప్పగించింది. కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ ఆస్పత్రి ప్రిన్సిపల్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను వేరే మెడికల్ కాలేజ్ బదిలీ మీద పంపడం కాదు.. సెలవులపై వెళ్లాలని హైకోర్టు ఆదేశించింది. జూనియర్ డాక్టర్ హత్యను ఆస్పత్రి అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అతి దారుణంగా అత్యాచారం చేసి చంపేస్తే .. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్టు తొలుత కుటుంబసభ్యులకు ఫోన్ వచ్చినట్టు తెలుస్తోంది. ఘటన జరిగిన ఉదయం నుంచి ఏం జరిగిందనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. ఈ క్రమంలో ధర్మాసనం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్.. వైద్యురాలిపై అత్యాచారం, హత్య గురించి ఇప్పటివరకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. ఎక్కువ సమయం వృథా చేస్తే, ఎక్కువ ఆధారాలు మాయమవుతాయని.. ఈ కేసులో అన్ని పత్రాలను సీబీఐకి అందజేయాలని ఆదేశించింది. సీబీఐ వెంటనే ఈ దర్యాప్తును ప్రారంభిస్తుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు విచారణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ కేసు పత్రాలను ఈరోజు ఇంటిలిజెన్స్ అధికారులు స్వయంగా సేకరించనున్నారు.

# ఛీ.. ఛీ వీళ్లు మనుషులు కాదు కామాంధులు...నమ్మి వచ్చిన ప్రియురాలిపై.. తండ్రి, కొడుకు కలసి రేప్



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 13: యూపీలోని హమీర్‌పూర్‌లో ఓ దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇంటి నుంచి పారిపోయి ప్రియుడి కోసం వస్తే.. ప్రియురాలిపై యువకుడి తండ్రి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అంతకు ముందు.. ప్రియుడు, ప్రియురాలు వీరి పెళ్లి కోసం నకిలీ పత్రాలు తయారు చేసుకుని రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ఆ తర్వాత ప్రియుడు ఆమెను ఇంటికి తీసుకురాగా.. తండ్రీకొడుకులు కలిసి బాలికపై అత్యాచారం చేశారు. అయితే.. ఆ ఇద్దరి బారి నుంచి ఎలాగోలా తప్పించుకుని బాధితురాలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తండ్రీకొడుకులపై అత్యాచారం చేశారంటూ ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాలోని మోహదా కొత్వాలి ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వాస్తవానికి.. బంద గ్రామానికి చెందిన బాలిక తన కుటుంబంతో కలిసి ఘతంపూర్‌లోని ఇటుక బట్టీలో కూలీగా పనిచేస్తుండేది. పట్టణంలోని ఫతేపూర్‌కు చెందిన యువకుడితో ఆమెకు ప్రేమ వ్యవహారం ఏర్పడింది. ఇద్దరూ కలిసి సంతోషంగా గడుపుదామని కూడా ప్రమాణం చేసుకున్నారు. కాగా.. జులై 26న మౌదాహాలోని ప్రేమికుడి వద్దకు ప్రియురాలి వెళ్లింది. దీనిపై యువతి తండ్రి యువకుడిపై ఫిర్యాదు చేశాడు. కాగా.. విచారణలో భాగంగా.. ప్రియుడి ఇంటికి వెళ్లిన పోలీసులకు తండ్రి మాయమాటలు చెప్పాడు. బాలిక వయసు తక్కువ ఉన్నందున నకిలీ పత్రాలు సిద్ధం చేసి ఆలయంలో పెళ్లి చేసుకున్నారని చెప్పాడు. ఆ తర్వాత బాలికను ప్రియుడి ఇంటికి తీసుకొచ్చాడు. ఈ క్రమంలో అప్పటినుంచి.. తండ్రీకొడుకులు తమపై నిరంతరం అత్యాచారం చేస్తున్నారని బాలిక ఆరోపించింది. ఎలాగోలా వారిద్దరి బారి నుంచి బయటపడ్డానని.. కుటుంబసభ్యుల దగ్గరకు వెళ్లి జరిగిన విషయాన్ని బాలిక చెప్పింది. దీంతో కుటుంబ సభ్యులు కూతురితో కలిసి మొహదా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ప్రేమికుడు, అతని తండ్రిపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


# షాడిస్టు భర్త ....భార్యను బైక్ కు కట్టేసి వీధుల్లో ఈడ్చుకెళ్లాడు..?



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, ఆగస్టు 13: రోజు రోజుకీ మనిషిలోని మానవత్వం మాయమై పోతోంది. రోజు రోజుకీ జరుగుతున్న సంఘటనలు మానవత్వం సిగ్గుపడేలా చేస్తున్నాయి. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాలో మానవత్వం సిగ్గుపడేలా వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఓ యువకుడు తన సొంత భార్యను తాళ్లతో కట్టేసి బైక్‌పై లాగుతూ తీసుకుని వెళ్తున్నాడు. ఈ ఘటన నహర్‌సింగ్ పురాలో నెల రోజుల క్రితం జరిగింది. అయితే ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లాలోని పంచౌరి పోలీస్ స్టేషన్ చర్యలు ప్రారంభించి నిందితులను అరెస్టు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు ప్రస్తుతం జైసల్మేర్‌లో తన సోదరితో ఉంటోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడిని నహర్‌సింగ్ పురా నివాసి ప్రేమ్‌రామ్ మేఘవాల్‌గా గుర్తించారు. కొద్దిరోజుల క్రితమే బీహార్‌లో నివసిస్తున్న ఓ నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్తెను పెళ్లి చేసుకున్నాడు. ఇందుకోసం నిందితులు బాలిక తల్లిదండ్రులకు భారీ మొత్తంలో చెల్లించారు. వివాహానంతరం నిందితుడు తన భార్యను నరసింగ్ పురాకు తీసుకొచ్చి నివసించడం ప్రారంభించాడు. ఈ పెళ్లి తర్వాత ఇద్దరి మధ్య చాలా గొడవలు జరిగేవని ఇరుగుపొరుగు వారు చెబుతున్నారు. నెల రోజుల క్రితం కూడా వారి మధ్య ఏదో విషయమై గొడవ జరిగింది.

ఆ సమయంలో నిందితుడు తన భార్యను తాళ్లతో కట్టేసి బైక్‌పై నుంచి ఈడ్చుకెళ్లేందుకు ప్రయత్నించాడు. యాదృచ్ఛికంగా నిందితుడి స్నేహితుడు ఈ ఘటనను వీడియో తీశాడు. ఈ సంఘటన తర్వాత, నిందితుడు తన భార్యను ఇంటి నుండి బయటకు పంపించాడు. ప్రస్తుతం ఆమె జైసల్మేర్‌లో నివసిస్తున్న తన సోదరి వద్దకు వెళ్లింది. ఇక్కడ రెండు రోజుల క్రితం నిందితుడు తన స్నేహితుడితో కలిసి కూర్చుని మద్యం సేవిస్తున్నాడు. ఈ సమయంలో ఇద్దరు స్నేహితుల మధ్య గొడవ జరిగింది. దీంతో నిందితుడి వీడియోను స్నేహితుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కొద్దిసేపటికే ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసిన నాగౌర్‌లోని పంచౌరి పోలీస్‌స్టేషన్ పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని గుర్తించి సోమవారం అరెస్టు చేశారు. ఈ ఘటనపై బాధితురాలి భార్య ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు. అందుకే ప్రస్తుతం పోలీసులు తమ స్థాయిలో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీంతో పాటు నిందితుడి భార్య, అతని కుటుంబ సభ్యులను సంప్రదించేందుకు కూడా ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# వీడికి పిచ్చి బాగా ముదిరింది.... పాము నోట్లో నాలుక పెట్టి పరాచకాలు...?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 13: సాధారణంగా పామును ఆమడ దూరంలో చూస్తేనే.. పరుగులు పెడతాం. పామును చూస్తేనే చాలా మందికి భయం. అదే విధంగా పామును దేవుడిగా కొలిచి పూజించే వాళ్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఇలా ఎవరి వెర్షన్ వాళ్లదు. అయితే ఇంకొందరు మాత్రం పాముతో ఆటలు కూడా ఆడతారు. ఇంట్లో పాములను పెంచుకునే వాళ్లు కూడా చాలా మంది ఉన్నారు. సోషల్ మీడియాలో ఎక్కువగా పాములకు సంబంధించిన వీడియోలు చాలానే వైరల్ అవుతూ ఉంటాయి. పాములకు సంబంధించి ఎలాంటి వీడియోలు అయినా సరే క్షణాల్లో నెట్టింట జోరుగా వైరల్ అవుతాయి. తాజాగా పాముకు సంబంధించిన మరో వీడియో కూడా ఇంటర్నెట్‌ని షేక్ చేస్తుంది. పులి నోట్లో తల పెట్టడ అనే సామెత గురించి వినే ఉంటారు. కానీ ఇక్కడ ఈ అబ్బాయి పాము నోట్లో నాలుక పెట్టడం కాస్త విచిత్రంగా ఉంది. ఈ వీడియో చూస్తే.. ఒక అబ్బాయి పాముతో ఆడుతూ ఉంటాడు. పాము విషపూరితమైన జీవి. ఒక్క కాటు వేస్తే చాలు.. నరాల్లోకి విషం ఎక్కి.. గంటల్లోనే ప్రాణాలు కోల్పోతారు. పాముల్లో మరింత విష పూరితమైనవి కూడా ఉంటాయి. ఈ వీడియోలో ఇతను పాము వెళుండగా పట్టుకుని ఆడుతున్నాడు. కానీ పాము మాత్రం అది నచ్చక అతన్ని కాటు వేస్తుంది. ఆ తర్వాత మెల్లిగా పామును మచ్చిక చేసుకుంటూ.. పామును తన వైపుకు తిప్పుకున్నాడు. ఆ తర్వాత తన నాలుకను బయటకు చాపాడు.పాము నాలుకను టచ్ చేసే లోపు మళ్లీ లోపలికి నాలుకను పెట్టేశాడు. ఆ తర్వాత మళ్లీ నాలుకను బయటకు చాపాడు. దీంతో పాము వ్యక్తి నాలుకను టచ్ చేసింది. అలా మరోసారి చేశాడు. ఈ వీడియో చూస్తుంటే.. పామును హిప్నటైజ్ చేస్తున్నట్లు.. పాము తను చెప్పింది చేయాలి అన్నట్టు వ్యక్తి ట్రైనింగ్ ఇస్తున్నట్టు ఉంది. పాముతో ఇంత అవలీలగా ఆడేస్తున్నాడు అంటే.. పాముకు ఉన్న విషయం తీసేశారు అనుకుంట. ఏది ఏమైనా పాముతో ఇలాంటి భయంకరమైన ఆటలు ఆడకూడదు. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్‌ని షేక్ చేస్తుంది. ఇప్పటి వరకూ ఈ వీడియోకు 10 లక్షల వ్యూస్ వచ్చాయి.

# కోనసీమ అల్లుడా మజాకా..

## ఆషాఢం అల్లుడికి 100 రకాల వంటలతో మస్తు దావత్..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 13:భారతీయ వివాహవ్యవస్థ అంటే ఒక ప్రత్యేక స్థానం ఉంది. మన కుటుంబ వ్యవస్థను విదేశీయులు కూడా ఎంతగానో గౌరవిస్తారు. పెళ్లి చేసిన ఆడపిల్లను అత్తారింటికి పంపించడం మొదలు పండగలు, పర్వదినాలు, శుభకార్యాలు సమయంలో కూతురు అల్లుడిని తమ ఇంటికి తీసుకుని వస్తారు. అల్లుడిని ఎంతో గౌరవిస్తారు. మర్యాదలు చేస్తారు. అయితే కోనసీమ జిల్లా వాసులు అల్లుడి మర్యాదలు మాత్రం వెరీ వెరీ స్పెషల్. సంక్రాంతి పండగకు మాత్రమే కాదు ఆషాడ మాసం తర్వాత ఇంటికి వచ్చే కొత్త అల్లుడికి ఇచ్చే మర్యాదలు కూడా అందరిని ఆకట్టుకుంటాయి. తాజాగా ఆషాడం మాసం తర్వాత ఇంటికి వచ్చిన కొత్త అల్లుడికి అత్తారింట్లో జరిగిన మర్యాదలు పెట్టిన పిండి వంటలకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. వివరాల్లోకి వెళ్తే.. ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడకు చెందిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ అల్లుడి ముందు ఎవరూ ఊహించని విధంగా రకరకాల పదార్థాలను వడ్డించారు. గత ఏడాది సెప్టెంబరులో వివాహం జరగగా మొదటి ఆషాఢ మాసం సందర్భంగా అత్తింటికి నెల పాటు దూరంగా ఉన్న అల్లుడికి.. అత్తారింట్లో డజన్ల కొద్దీ రుచికరమైన వంటకాలతో స్వాగతం పలికారు. పూతరేకులు, మైసూర్ పాక్ వరకు 100 రకాల వంటకాలు వడ్డించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలోని ఒక గ్రామంలో జరిగిన ఈ అతిథి సత్కారానికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. అందులో కొత్త జంటకు వడ్డించిన వంటకాలు కనిపిస్తాయి.

# షేక్ హసీనాపై ....మర్డర్ కేసు నమోదు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 13: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మర్డర్ కేసు నమోదు చేశారు. ఆమెతో పాటు మరో ఆరుగురిపై కేసు బుక్ చేశారు. ఓ సరుకుల దుకాణం ఓనర్ మృతి ఘటనలో భాగంగా కేసును ఫైల్ చేశారు. యువత ఆందోళనల నేపథ్యంలో దేశం విడిచి వెళ్లిన మాజీ ప్రధాని హసీనా.. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆ అల్లర్ల సమయంలో జరిగిన కాల్పుల్లో ఆ షాపు ఓనర్ మృతిచెందాడు. పరారీ అయిన తర్వాత 76 ఏళ్ల హసీనాపై నమోదైన తొలి కేసు ఇదే. గ్రాసరీ స్టోర్ ఓనర్ అబూ సయ్యద్‌కు చెందిన మిత్రుడు ఒకరు ఆ కేసును నమోదు చేశారు. అవామీ లీగ్ పార్టీ జనరల్ సెక్రటరీ ఒబైదుల్ ఖాదిర్, మాజీ హెూంమంత్రి అసదుజ్మాన్ ఖాన్ కమల్, మాజీ ఐజీ చౌదరీ అబ్దుల్లా ఆల్ మమున్ ఈ కేసులో ఉన్నారు. అనేక మంది ఉన్నత స్థాయి పోలీసు, ప్రభుత్వ అధికారుల పేర్లను కూడా దీంట్లో చేర్చారు.

# జైలు నుంచి మరోసారి బయటకు వచ్చిన డేరా బాబా



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 13:ఇద్దరు మహిళలపై లైంగికదాడికి పాల్పడ్డాడన్న కేసులో దోషిగా తేలిన 'డేరా సచ్చా సౌదా' చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ అలియాస్ డేరా బాబా మరోసారి జైలు నుంచి బయటకు వచ్చారు. 21 రోజుల పాటు తాత్కాలిక బెయిల్ లభించడంతో ఆయన మంగళవారం ఉదయం 6:30 గంటలకు జైలు నుంచి విడుదలైనట్లు అధికారులు తెలిపారు. ఈ 21 రోజులూ గుర్మీత్ రామ్ సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని బర్నావాలో ఉన్న డేరా ఆశ్రమంలో బస చేస్తారని ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా డేరాబాబా విడుదలను వ్యతిరేకిస్తూ శిరోమణి గురుద్వారా పర్బంధక్ కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను పంజాబ్-హర్యానా హైకోర్టు ఇటీవలే కొట్టివేసిన విషయం తెలిసిందే. ఆ పరిణామం జరిగిన రోజుల వ్యవధిలోనే ఆయనకు తాత్కాలిక బెయిల్ లభించడం గమనార్హం.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు





ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, ఆగస్టు 13:భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నాడు భారీ నష్టాల్లో ముగిశాయి. అన్ని రంగాల్లో షేర్ల అమ్మకాలు వెల్లువెత్తడంతో సెన్సెక్స్ 693 పాయింట్లు నష్టపోయి 78,956 వద్ద ముగిసింది. నిఫ్టీ 208 పాయింట్లు పడిపోయి 24,139 పాయింట్ల వద్ద ముగిసింది. 1,103 స్టాక్స్ లాభాల్లో... 2,322 స్టాక్స్ నష్టాల్లో ముగియగా, 74 స్టాక్స్‌లో ఎలాంటి మార్పులేదు. టాప్ గెయినర్స్ జాబితాలో టైటాన్ కంపెనీ, అపోలో హాస్పిటల్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా కన్స్యూమర్స్, హెచ్‌సీఎల్ టెక్ ఉండగా, టాప్ లూజర్స్ జబితాలో శ్రీరామ్ ఫైనాన్స్, బీపీసీఎల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ ఉన్నాయి. బ్యాంకింగ్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, మెడల్, మీడియా, టెలికం ఇలా అన్ని రంగాలు కూడా ఒక శాతం వరకు నష్టాల్లో ముగిశాయి.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 14 ఆగస్టు 2024



చూసి ముర్వాలే

## యదువంశీ కథకు జీవం పోశాడు.. కమిటీ కుర్రోళ్లు మూవీపై రాంచరణ్






ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: టాలీవుడ్ నటి నిహారిక కొణిదెల సమర్పణలో శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ నిర్మించిన చిత్రం కమిటీ కుర్రోళ్లు . యదువంశీ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 9న విడుదలైన విషయం తెలిసిందే. ఓట్లు కొనేసిన తర్వాత ప్రజలకు మంచి చేయని రాజకీయ నాయకులను నమ్మొద్దంటూ, గొర్రెల్లా కాకుండా మంచిచెడులను విశ్లేషించుకొని ఓటు వేయాలనే సందేశంతో రూపొందించి న ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. నాలుగు రోజుల్లో ఈ మూవీ రూ. 7.50 కోట్లు గ్రాస్ వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న సందర్భంగా స్టార్ యాక్టర్ రాంచరణ్ కమిటీ కుర్రోళ్లు టీంకు విషెస్ తెలియజేశాడు. భారీ విజయాన్ని అందుకున్న సందర్భంగా కమిటీ కుర్రోళ్లు టీంకు శుభాకాంక్షలు. నిహారిక తల్లి నీ టీంతో కలిసి చేసిన హార్డ్‌వర్క్ నిజంగా స్ఫూర్తిదాయకం. సినిమా విజయం కోసం అహర్నిశలు కష్టపడ్డ చిత్రయూనిట్ మొత్తానికి నా అభినందనలు.. అని ట్వీట్ చేశాడు రాంచరణ్.

## సెన్సార్ దెబ్బకి ఓటీటీ బాట పట్టిన బోల్డ్ సినిమా..

### ట్రైలరే ఇలా ఉంటే.. ఇక మూవీలో..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: కరోనా కాలం నుంచి ఓటీటీల హవా నడుస్తోంది. ఒకప్పుడు థియేటర్లు దొరక్క విడుదల కానీ చిన్న సినిమాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. థియేటర్లు దొరకకపోతేనేం.. డైరెక్టుగా ఓటీటీలోనే విడుదల చేస్తున్నారు నిర్మాతలు. ఇలా విడుదలైన సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి కూడా. ఓ రొమాంటిక్ చిత్రానికి సెన్సార్ చిక్కులు ఎదురుకావడంతో డైరెక్ట్ ఓటీటీలోనే విడుదల చేస్తున్నారు. ఇంగ్లీష్‌లో లవ్ పదాన్ని రివర్స్‌లో రాస్తే ఎవోల్ అని వస్తుంది. ఇదే టైటిల్‌తో రామ్ వెలగపూడి అనే దర్శకుడు చాలా మంది కొత్తవారితో సినిమాని తెరకెక్కించాడు. ఈ చిత్రాన్ని ముందుగా థియేటర్లలో విడుదల చేయాలని భావించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేసుకున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే జూలై ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చేదే.అయితే.. సెన్సార్ బోర్డు ఈ చిత్రాన్ని బ్యాన్ చేసింది. ఈ మూవీలో బోల్డ్ సీన్లు ఎక్కువగా ఉండడమే కారణం. దీంతో ఈ మూవీని ఓటీటీలో నేరుగా విడుదల చేయనున్నారు. ప్రముఖ ఓటీటీ ఆహా ప్లాట్‌ఫామ్‌లో ఆగస్టు 15 నుంచి ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ మేరకు ఆహా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చింది. మరి సెన్సార్ బ్యాన్ చేసేంతగా సినిమాలో ఏముందే తెలియాలంటే ఓ రెండు రోజులు ఆగాల్సిందే.





## కొంచెం ఇష్టంగా కొంచెం కష్టంగా అనసూయ పోజులు..

### మస్త్ షేడ్స్ ఉన్నాయంటోన్న ఫ్యాన్స్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: అనసూయ ఫోటోషూట్స్?లకు సోషల్ మీడియాలో ఉండే క్రేజ్ వేరు. ఈ భామ పోస్ట్ పెట్టగానే లైక్స్, కామెంట్స్? ఓ రేంజ్?లో వస్తుంటాయి.



## జగతి మేడమ్ చీర కట్టిందోచ్ ...

### చంద్రుళ్లో ఉండే కుందేలు కిందికొచ్చిందోచ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: జ్యోతి పూర్వజ్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్?స్టాలో షేర్ చేసింది. తెల్లని చీరలో బ్లాక్ డిజైన్స్?తో ఉన్న చీర కట్టుకుని చాలా అందంగా కనిపించింది.




## చేతిలో పూలు.. చిలిపి పోజులు..

### ఫన్నీగా తయారైన కీర్తి సురేష్


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. ఆమె తాజా చిత్రం 'రఘు తాత' ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో కీర్తి సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.

## ఆయుధపూజలో దేవర..

### ప్రత్యేకాకర్షణగా ఎన్టీఆర్ డ్యాన్సులు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'పై నిర్మాణం నుంచే భారీ అంచనాలేర్పడ్డాయి. కొరటాల శివ దర్శకత్వంలో హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్నది. జాన్వీకపూర్ కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఎన్టీఆర్ పరిచయ గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. 'ఆయుధపూజ..' అనే పల్లవితో మొదలయ్యే ఈ గీతంలో ఎన్టీఆర్ నృత్యాలు ప్రత్యేకాకర్షణగా నిలుస్తాయని, అభిమానులకు ఓ పండగలా ఈ గీతం ఉంటుందని చిత్ర బృందం పేర్కొంది.ఈ చిత్రానికి అనిరుధ్ స్వరకర్త. విస్మరణకు గురైన తీరప్రాంతంలో తన వారిని రక్షించుకునే ధీరోధాత్తుడైన యువకుడిగా ఎన్టీఆర్ అత్యంత శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



## పొట్టి గౌన్ తో కార్ వ్యాన్‌లో శ్రీముఖి ఫోటోషూట్...

### మెరిసే డ్రెస్‌లో స్టన్నింగ్ ఫోజులు

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, ఆగస్టు 13: తెలుగు యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ఈ భామ షోలు, సినిమాలతోనే కాకుండా తన ఫోటోషూట్?లతో కూడా అభిమానులను ఆకట్టుకుంటుంది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.